
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం 29, జనవరి 2026




## నగరంలో మురికి కాల్వల సమస్యకు
# శాశ్వత పరిష్కారం

2 లో..

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి -28**
ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

## భద్రాచలంలో
# నకిలీ డాక్టర్ అరెస్ట్

- నకిలీ డాక్టర్లను నమ్మి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు
- అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు....
- అర్హత లేకుండా హాస్పిటల్ నిర్వహిస్తున్న రాజశేఖర్...
- హాస్పటల్ పై డి ఎం అండ్ హెచ్ ఓ డా, సైదులు ఆకస్మిక తనిఖీలు..
- రాజశేఖర్ నకిలీ సర్టిఫికెట్లతో ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు గుర్తించిన డా, సైదులు...
- ఆసుపత్రి సీజ్ చేసి నిందితుడిని పోలీసులకు అప్పగింత...




2 లో..

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా
# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 28:**
ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

# ఇరిగేషన్ శాఖా?.. మజాకా?

- కొసరు కోసం అసలుకే ఎసరు
- చట్టాలకు పాతరేసి లీజుకు
- కమిషన్ల మాయాజాలం
- ఆందోళనలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు



చర్ల,సూర్య (మేజర్ న్యూస్)కొందరు అధికారులు కొసరు కోసం అసలుకే ఎసరు పెడుతున్నారా..? నీటిపారుదల శాఖ అధికారుల అత్యుత్సాహం చూస్తే అవుననే అనిపిస్తుంది. ఏజెన్సీ గ్రామాలు వరద ముంపుకు గురికాకుండా రూ 40 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కరకట్ట నిర్దేశిత లక్ష్యాన్ని ఇరిగేషన్ అధికారులు నీరుగారుస్తున్నారు.కట్ట పటిష్టత కోల్పోయే విధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు.కమిషన్లకు కక్కుర్తి పడి కరకట్టను కిరాయికి ఇచ్చి జేబులు నింపుకుంటున్నారు.

2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు.

ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు.

టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు.

ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం



ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో నకిలీ డాక్టర్ అరెస్ట్




భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాచల పట్టణంలో నకిలీ డాక్టర్ వ్యవహారం వ్యవహారశీ కలకలం రేపింది. పట్టణంలో అర్హత లేకుండా ఆయుష్ హాస్పిటల్ నిర్వహిస్తున్న రాజశేఖర్ అనే వ్యక్తిని భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేశారు. ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ ఆదేశాల మేరకు అడిషనల్ డి ఏం డి హెచ్ ఓ తనిఖీలు నిర్వహించగా రాజశేఖర్ అనే వ్యక్తి నకిలీ సర్టిఫికెట్లతో వైద్యసేవలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో హైదరాబాదు డాక్టర్ల పేర్లు వాడుకుంటు భద్రాచలం ఏజెన్సీ గిరిజన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసపూరితముగానేఈ అక్రమాలకు రాజశేఖర్ పాల్పడినట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. భద్రాచలం అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు హాస్పటల్ సిజ్ చేసి నిందితున్ని పోలీసుల కస్టడీకి పంపారు.. అనంతరం డాక్టర్ సైదులు మాట్లాడుతూ, ఇటువంటి నకిలీ డాక్టర్లను నమ్మి ప్రజలు ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఆయన సూచించారు. చట్ట విరుద్ధమైన హాస్పిటల్స్ ఏర్పాటు చేసుకొని అర్హత లేని వైద్య సేవలు అందిస్తే ఎవరినైనా సిఏ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై హైదరాబాద్ ఐఎంఏ మెడికల్ కౌన్సిలింగ్ కు రాజశేఖర్ సర్టిఫికెట్లను ఫార్వర్డ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వచ్చిన సమాచారం మేరకు చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.




# ఇరిగేషన్ శాఖా?.. మజాకా?



దీంతో గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుతోందనే చెప్పాలి. లీజుకు ఇస్తే వచ్చే కొద్ది మొత్తం కోసం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కరకట్ట ధ్వంసం అవుతున్నా చేష్టలుడిగి చూస్తున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాలను ధిక్కరించి మరీ పూడికతీతకు పచ్చ జెండా ఊపిన ఇరిగేషన్ శాఖ అధికారులు మరొక అడుగు ముందుకు వేసి భూ సేకరణ ద్వారా వచ్చిన భూములను, కరకట్ట లోని కొంత ప్రాంతాన్ని ఇసుక సొసైటీలకు లీజుకు ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. ప్రాజెక్టు నిర్మాణమే పూర్తి కానప్పుడు పూడికతీత అంటూ ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇవ్వడంలో అర్థమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలకు పెనుముప్పుగా పరిణమించబోతోంది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్టను, భూ సేకరణ ద్వారా పొందిన భూములను ఇసుక సొసైటీలకు లీజుకు ఇచ్చామని చెబుతూ దాదాపు రూ 40 కోట్ల వ్యయంతో నిర్మించిన కరకట్ట ధ్వంసం అవుతున్నా చూసి చూడనట్టు మిన్నకుంటున్నారు. ఫలితంగా లీజు ద్వారా వచ్చే చిల్లర డబ్బుల కోసమని కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన కరకట్ట దాని పటిష్టత కోల్పోయేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు కారణమ వుతున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న ఇసుక కాంట్రాక్టర్లు మరీ బరితెగించి నది ఒడ్డును ఇష్టారీతిన తవ్వి రహదారుల నిర్మించారు. వారు చేసిన ఈ పని వల్ల నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజల భవిష్యత్తు వర్షాకాలంలో ప్రమాదకర స్థితిలోకి నెట్టవేయబడుతుందని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

–తాలిపేరు ఒడ్డునూ వదల లేదు!

తాలిపేరు నది ఒడ్డున ఉన్న తేగడ గ్రామం వరదపోటును తట్టుకునేందుకు ఉన్న ఎత్తైన కట్టను వీరభద్ర సాండ్ రీచ్ సొసైటీ రేంజింగ్ కాంట్రాక్టర్ భారీ యంత్రాలను ఉపయోగించి కూల్చివేసి ఇసుక లారీలు తిరిగేందుకు రోడ్డు నిర్మాణం చేసారు. అయితే సదరు భూములు కూడా ఇరిగేషన్ శాఖకు చెందినవే కావడం గమనార్హం. గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులు, మండల, జిల్లా స్థాయి అధికారులకు విషయం విన్నవించినా చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కాంట్రాక్టర్ ఇసుక అమ్మకాలు ముగిసిన అనంతరం తనదారిన తాను పోతాడని వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు స్థానిక ప్రజలు మాత్రమే ఇబ్బందులు పడతారని తమ గోడు అధికారులకు ఎందుకు వినిపించడంలేదని మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు పనిచేసేది ప్రజల కోసమా.. ఇసుక కాంట్రాక్టర్ల కోసమా... అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కరకట్టపై నిర్వహిస్తున్న ఇసుక డంపింగ్ యార్డులను తొలగించి, ప్రాజెక్టు భూములలో అనధికార రహదారులు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

-అశ్వారావుపేట అభివృద్ధికి నిధులు సమకూర్చాం
- అభివృద్ధిని ప్రజలకు తెలుపండి
--ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
కౌన్సిలర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచే అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థిస్తు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసం కారణంగా విపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంలో పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవలంబించాల్సిన విధి విధానాలపై విస్తృతంగా చర్చించారు. గత అనుభవాలను విశ్లేషిస్తూ లోటుపాట్లను సరిదిద్దుకునే దిశగా కార్యాచరణ రూపొందించి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

-జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్..
-ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ..
-కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం విజయవంతం చేయాలి...



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)**-వైద్య సిబ్బంది విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్ అన్నారు.బుధవారం ఆయన మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్యశాలలో అందుతున్న సేవలపై ఆరాధీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని, అవసరమైన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని,గర్భిణీల వివరాలను నమోదు చేసుకొని పరీక్షలు చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య సదుపాయం కోసం రామవరం ఎంసిహెచ్ సెంటర్‌కు రిఫర్ చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలలో ప్రతినెల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, గురుకుల విద్యార్థులకు ఆరోగ్య విద్యా బోధన చేయాలని, గురుకుల విద్యార్థినిలకు రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలకు మంచి ఆహార అలవాట్లు అలవాటు చేయాలని, ఆరోగ్యకరమైన అలవాట్లు వలన జబ్బు పడే అవకాశం తగ్గు ముఖం పట్టి ఆరోగ్యంగా జీవించవచ్చని తెలియజేశారు.



**-కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం విజయవంతం చేయాలి**

ఈనెల 30వ తేదీ నుండి కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం ప్రారంభం అవుతుందని దానిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కుష్టి (ఎస్ఎల్ ఏసి) వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్సీలో మంచినీటి సమస్య ఉందని డిఎంహెచ్వో కు వైద్యాధికారి ప్రియాంక తెలియజేశారు. పెద్దిరెడ్డిగూడెం సర్పంచ్ సున్నం నాగభూషణంతో ఆయన మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట వైద్య సిబ్బంది వాణి, ఎస్తేర్ రాణి, మోహన్, తదితరులు ఉన్నారు.

# నిజాలు నిర్భయంగా రాసే సూర్య దినపత్రిక..

-క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ జెడ్పిటిసి పైడి..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ నేటి పత్రిక పోటీ ప్రపంచంలో ప్రజల హృదయాలను హత్తుకునే కథనాలను రాస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని మాజీ జెడ్పిటిసి, జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో సూర్య దినపత్రిక 2026 నూతన క్యాలెండర్‌ను మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వార్త కథనాలలో నూతన వరవడిని ముందుకు తీసుకువచ్చిన సూర్య యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తారా మల్లికార్జున రావు మాట్లాడుతూ సూర్య దినపత్రికలో ప్రచురించే కథనాలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా ఉంటాయని రాజకీయ, ప్రజా సమస్యలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, జిల్లా ఆర్యవైశ్య ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తన వ్యాపారులను కఠినంగా శిక్షించాలి

-అఖిల భారత ఐక్య రైతు సంఘం కార్యదర్శి
-అమర్లపూడి రాము డిమాండ్

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ విత్తన వ్యాపారులను కఠినంగా శిక్షించి రైతులపై జరుగుతున్న మోసపూరితమైన ఆగడాలను అరికట్టాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం కార్యదర్శి అమరపుడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లాలో బండ గుండ, బూనీరు గ్రామాలలో సుమారు కోటి రూపాయల నకిలీ విత్తనాలు ఈనెల 26వ తేదీన బయటపడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేస్తూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తగిలి విత్తన వ్యాపారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినమైన శిక్షలు విధించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ క్రమంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు రైతు వ్యతిరేక విధానాలే కారణమని ఆయన ప్రభుత్వాలను విమర్శించారు ఇకనైనా నకిలీ విత్తన వ్యాపారులపై ప్రభుత్వం దృష్టిసారించి నకిలీలను గుర్తించాలని లేనిపక్షంలో అఖిల భారత రైతు ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న పాల్గొన్నారు.



# ఆదరాబాదరాగా మున్సి"పోల్స్"

-అభ్యర్థులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నఎన్నికల కమీషన్
-జాతర వేళ ఎన్నికలు ఎలా...???
-జెబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం నిర్వహించిన తీరు సరైనదిగా లేదని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జెబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా చెప్పుకునే సమ్మక్క సారలమ్మ జాతరలో తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటుండగా కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి కనీసం సమయం ఇవ్వకుండానే ఉరుకులు పరుగులు పెట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ దుందుడుకు స్వభావంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఒక వైపు పండగ ఉత్సవాలు,మరోవైపు ఎన్నికలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని,ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్?గా మార్చే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, డివిజన్ల విభజనపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల పోటీ చేసే అభ్యర్థులలో,ఓటర్లలో గందరగోళం నెలకొందన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా కార్పొరేషన్ అవుతుందా..? లేక



మున్సిపాలిటీగానే కొనసాగుతుందా..? అనే సందిగ్ధంలో ఉండగానే నోటిఫికేషన్ రావడం విమర్శలకు తావిస్తోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలనుకున్నప్పుడు ప్రజలు ఆలోచించుకునే విధంగా అభ్యర్థులు పోటీ చేసే విధంగా కొంత సమయం ఇవ్వాలని అన్నారు.ఈ విషయంలో ఎన్నికల కమీషన్ ఒక్కసారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు,అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతతో పాటు,స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సమయోచిత నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల కమీషనర్ ను కోరారు.

# మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ విద్యాచందన**





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు (ఎఫ్ఎస్టి), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్టి), జోనల్ అధికారులు, అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, ఎన్నికల సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు. స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ మద్యం స్వాధీనం (లిక్కర్ సీజ్‌యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి, మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎఫ్ఎస్టి బృందాలు ఎస్ఎస్టి బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్‌ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్‌బ్యాగ్‌ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు, అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, రాజశేఖర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తొలి రోజు 3 నామినేషన్లు

- కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య కొనసాగుతున్న చర్చలు
- రెండు డివిజన్లు సిపిఎం కి ఇచ్చే విధంగా కాంగ్రెస్ తో ఒప్పందం
-ఒంటరిగా బరిలో టిఆర్ఎస్ పార్టీ



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజు మూడు డివిజన్లలో అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేశారు. పాల్వంచ పరిధిలోని 8వ డివిజన్లో బిఆర్ఎస్ కాంపెల్లి సంధ్య ఒకటి, కొత్తగూడెం పరిధిలోని 19 డివిజన్ నుండి , అదేవిధంగా 56 డివిజన్ అభ్యర్థ తమ తమ నామినేషన్ వేయడం జరిగింది. 19వ డివిజన్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి తన నామినేషన్ దాఖలు చేయగా, మహిళలకు రిజర్వేషన్ అయిన 56వ డివిజన్ నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బండారు రజిత నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రస్తుతం ఎన్నికల బరిలో నిలిచిన రజిత భర్త బండారు రుక్మేందర్ గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన విషయం తెలిసిందే.

**- పొత్తులపై కొనసాగుతున్న చర్చలు**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు షెడ్యూల్ ప్రారంభమైన నుండి కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. గత మూడు రోజులుగా ఆ ఇరు పార్టీలకు చెందిన నాయకులు చర్చలు జరుగుతున్నప్పటికీ కొలిక్కి రావడం లేదని తెలుస్తోంది. చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆ రెండు పార్టీల నుండి ఎన్నికలబరిలో దిగేందుకు ఎదురుచూస్తున్న ఆశావాహులకు ఉత్కంఠ నెలకొంది. తొలి రోజు జరిగిన చర్చల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ పార్టీకి కేటాయించే విషయంపై స్పష్టంగా చెప్పినప్పటికీ అందుకు సిపిఐ పార్టీ నాయకులు అంగీకరించలేదని తెలుస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ రావడం తొ ఆ రెండు పార్టీల నాయకులు చర్చలను కొనసాగిస్తున్నప్పటికీ కొలిక్కి రాకపోవడంతో ఆ రెండు పార్టీల నాయకులు అసహనం వ్యక్తం అవుతుంది. అంతేకాకుండా అసలు ఈ రెండు పార్టీల మధ్య ఎన్నికల ఒప్పందం కుదిరిన? లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల వేటలో..**

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులు నిలిపేందుకు పూర్తిస్థాయిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో పరిశీలగులుగా వచ్చిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం పరిధిలోని 19, 56 డివిజన్లలో టిఆర్ఎస్ అభ్యర్థులు ఆ పార్టీ నాయకుల సూచనలు మేరకు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో నూతనంగా ఏర్పాటు అయిన రాజకీయ పార్టీల నాయకులు తమ అభ్యర్థులను ఎన్నికల బడిలో నిలిపేందుకు కసరత్ ప్రారంభించాయి. అంతేకాకుండా జనసేన పార్టీ కూడా అభ్యర్థులను నిలిపేందుకు ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉన్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా కొత్తగూడా మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్,సిపిఐ పార్టీల మధ్య పొత్తు ఉంటుందా లేదా చేయాల్సి ఉండగా, టిఆర్ఎస్ పార్టీ మాత్రం అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది.



# మున్సిపల్ ఎన్నికల సమరానికి రంగం సిద్ధం

- బీఆర్ఎస్ సమన్వయకర్తగా ఉప్పల వెంకటరమణ
-హామీలు ఏమయ్యాయి..? నిధులు ఎటు పోయాయి?
- అశ్వారావుపేటలో పాలక పక్షాన్ని నిలదీసిన బీఆర్ఎస్ నేతలు
మొదటి మున్సిపల్ పోరులో జెండా పాతేందుకు బీఆర్ఎస్ సిద్ధం
- అభ్యర్థులను పరిచయం చేసిన మెచ్చా నాగేశ్వరరావు





అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )- అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికల కోసం రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ప్రతిష్టాత్మక ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఉప్పల వెంకటరమణను మున్సిపల్ కోఆర్డినేటర్‌గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన క్రియాశీలక రాజకీయాల్లో వేగం పెంచారు.

-అభ్యర్థుల పరిచయం... ఎన్నికల వ్యూహరచన

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహించారు. ఈ వేదికపై వివిధ వార్డుల నుంచి పోటీ చేయబోయే అభ్యర్థులను సమన్వయకర్త ఉప్పల వెంకటరమణ పరిచయం చేశారు. గెలుపు లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**-అభివృద్ధి పనులే అస్త్రాలుగా ప్రచారం**

కేసీఆర్ నాయకత్వంలో, మెచ్చా నాగేశ్వరరావు కృషితోనే అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారిందని నేతలు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి, ఆర్టీవో కార్యాలయం, సెంట్రల్ లైటింగ్ మరియు డిగ్రీ కాలేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. తాము చేసిన అభివృద్ధే తమ అభ్యర్థులను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

-ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడ్డ మెచ్చా నాగేశ్వరరావు

ప్రస్తుత ప్రభుత్వంపై మెచ్చా నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తాను మంజూరు చేయించిన నిధులను కూడా ప్రస్తుత పాలకులు సరిగ్గా వాడడం లేదని, నాణ్యత లేని పనులు చేస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని, రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ త్వరలోనే గడప గడపకు ప్రచారం నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్న బాబు,దమ్మపేట మండల అధ్యక్షులు దొడ్డా రమేష్, ఛైర్పర్సన్ అభ్యర్థిని కాసాని నాగ శేష పద్మ,చంద్రమోహన్,జెడ్పీటీసీ మాజీ సభ్యులు జేకేవీ రమణారావు, పద్మజ, వగ్గెల పూజ, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్ నియోజకవర్గ, మండల స్థాయి నాయకులతో పాటు మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు.

# ఆర్యవైశ్య సంఘం సేవలు అందరికీ స్ఫూర్తి

-ఏడేళ్లుగా భక్తులకు అన్నదాన సేవలు భేష్
-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** ఆర్యవైశ్య సంఘం సేవలు అందరికీ స్ఫూర్తి దాయకమని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మినీ మేడారం తోగ్గుడెం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క,సారలమ్మల మహా జాతర సందర్భంగా మూడు రోజులపాటు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాసవీ,వనితా క్లబ్,ఆర్యవైశ్య సంఘం మరియు దోసపాటి రంగారావు ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ..గత ఏడు సంవత్సరాలుగా భక్తుల ఆకలి తీర్చే ఆర్యవైశ్య సంఘం సేవలు వెలకట్టలేనివన్నారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు,శానిటేషన్,విద్యుత్తు దీపాలు ఇలా అనేక సౌకర్యాలు కల్పించామన్నారు.అదే విధంగా భక్తులకు ఆకలి తీర్చే విధంగా అడగగానే ఆర్యవైశ్య సంఘం ముందుకు వచ్చి ఎంతమందికైనా మూడు రోజులు అన్నదానం చేసేందుకు వచ్చారని





ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పుడే కాదు అనేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలలో అగ్రభాగాన ఉంటున్న ఆర్యవైశ్య సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

**-ప్రజలకు సేవ చేయడం మా అదృష్టం**

ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం మా అదృష్టమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, దోసపాటి రంగారావు ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. తోగ్గుడెం వద్ద మినీ మేడారం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. తొలుత వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం,పినపాక, కరకగూడెం ఆర్యవైశ్య కుల బాంధవుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఏడేళ్లుగా అన్నదాన ప్రసాద కార్యక్రమానికి అన్ని విధాలా సహాయం చేస్తున్న ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అందరికీ మూడు రోజులు అన్నప్రసాదం అందేలా ఏర్పాట్లు చేశామని దోసపాటి తెలిపారు.కార్యక్రమంలో వాసవీ క్లబ్,వనితా క్లబ్,ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు దోసపాటి ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా మునిగేలా శివ ప్రశాంత్ ఏకగ్రీవ ఎన్నిక




భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )– ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఉద్యమల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 23, 24, 25 తేదీలలో విప్లవోత్సాహ వాతావరణంలో అట్టహాసంగా జరిగి విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మునిగేలా శివ ప్రశాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్?లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తున్నది సవితి తల్లి ప్రేమ మాత్రమేనని, ఆచరణలో మాత్రం విద్యను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి బడ్జెట్?లో విద్యారంగానికి అతి తక్కువ శాతం నిధులు కేటాయిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేయడం పాలకుల ద్రోహమని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పాలనా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కరించబడతాయని, ఇది విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని మండిపడ్డారు.విద్యను కార్పొరేట్ సరుకుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. భద్రాది కొత్తగూడెం జిల్లాకు యూనివర్సిటీ సాధనతో పాటు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి, యూనివర్సిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి--యువజన లోకాన్ని సమరానికి సిద్ధం చేస్తామని అన్నారు.పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, పెరుగుతున్న మతోన్మాద--ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి.డి.ఎస్.యూ తో పాటు వామపక్ష విద్యార్థి సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్మించి, విద్యార్థి ఉద్యమాన్ని కొత్త దశకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు..

# సీఎం కప్ 2025-26 పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–దమ్మపేట మండలం పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ దమ్మపేట స్కూల్ లో 2 వ ఎడిషన్ సీఎం కప్ 2025–26 నిర్వహించారు. ఈ పోటిల్లో దమ్మపేట, గండుగులపల్లి, పార్కేలాగండి, పెద్దగొల్లగూడెం మొత్తం 4 క్లస్టర్స్ లెవెల్ లో గెలిచిన క్రీడాకారులు సీఎం కప్పులో పాల్గొన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సుమారుగా 300 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. పోటీలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, శాసనసభ్యులు అశ్వరావుపేట వారు క్రీడలను ప్రారంభించారు. సీఎం కప్పును గేమ్స్ సక్సెస్ ఫుల్ గా అందరి సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రైజులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్ రెడ్డి, ఎం.ఈ.ఓ కీసరి లక్ష్మీ, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ వీరాస్వామి, ఎస్సై సాయికిషోర్ రెడ్డి స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ,మండలంలోని యూనియన్ లీడర్స్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సిపిఐలోకి వలసల జోరు

-కూనంనేని సమక్షంలో 50 కుటుంబాల చేరిక
-ఎర్రజెండా నీడకు 34వ డివిజన్ కరకవాగు వాసులు
-భట్టు విజయను భారీ మెజారిటీతో గెలిపించాలి
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు 34వ డివిజన్?కు చెందిన సుమారు 50 కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కూనంనేని ఎర్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ నాయకులు జక్కా వెంకటేశ్వర్లు, బోడ భీమా నాయక్ సమన్వయంతో ఈ భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 34వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న భట్టు విజయను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండానే మనందరికీ అండగా ఉంటుందని నూతనంగా పార్టీలో చేరిన వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరిన వారిలో భట్టు విజయ, భట్టు హరి, అజమీర భీమా, సీతారాం, వీరన్న, మధు, కృష్ణ, ఫజిల్, సక్రి, నీల తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

– వి.బి.జి.ఆర్.ఏ.ఎం చట్టాన్ని వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీలలో తీర్మానం చేయాలి
– వ్యవసాయ కార్మిక సంఘం

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వి.బి.జి.ఆర్.ఏ.ఎం చట్టాన్ని వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీలలో తీర్మానం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పోలేబోయిన సుజాతకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పొడియం మంగయ్య, సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల కోసం పనిచేస్తుందని వారు ఎద్దేవా చేశారు. గ్రామీణ పేదలు చేస్తున్న ఉపాధి పనిలో కూడా కొర్రీలు పెట్టి చట్టాన్ని సవరించడం సరికాదన్నారు. ఉపాధి హామీ పని ద్వారా చెరువులు, కుంటలు, రోడ్లు, కాలువలు తదితర పనులు గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఉపయోగంగా పని జరిగేదన్నారు. ఉపాధి హామీకి కేటాయించే బడ్జెట్లో కేంద్రం 60 శాతానికి తగ్గటం అంటే ఉపాధి పనిని నిర్వీర్యం చేయడమేనన్నారు. రాష్ట్రాలు 40 శాతం భరించాలని చట్టంలో పేర్కొనడం చిన్న రాష్ట్రాలు ఉపాధి హామీని నిర్వహించలేక నిలిపివేసే పరిస్థితులు వచ్చేలా కేంద్రం ఉపాధి హామీ చట్టం మొత్తాన్ని నీరుగారుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రతి ఒక్కరు ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కొరకు పాటుపడాలన్నారు. గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గానే ఉండేలా వి.బి.జి.ఆర్.ఏ.ఎం చట్టాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాదాసు అఖిల్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కోవాసి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# వేగం కాదు... ప్రాణం ముఖ్యం తస్మాత్ జాగ్రత్త

**-మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**





భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం నాడు రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో వివిధ వాహనాల డ్రైవర్లకు, వాహనదారులకు, లెర్నింగ్ లైసెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులకు రోడ్డు భద్రతపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, చిన్న నిర్లక్ష్యం మరియు అతి వేగం కారణంగా పెద్ద ప్రమాదాలు జరిగి అనేక మంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వేగం కన్నా ప్రాణమే అత్యంత ముఖ్యమని పేర్కొంటూ,"వేగం కాదు – ప్రాణం ముఖ్యం, తస్మాత్ జాగ్రత్త" అనే నినాదాన్ని ప్రతి డ్రైవర్ తన జీవితంలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోడ్డు వినియోగదారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగాన్ని తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, నిద్ర మత్తులో వాహనం నడపడం, అధిక వేగం, తప్పు ఓవర్?టేకింగ్ వంటి చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని స్పష్టంగా తెలిపారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించి పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఒక గంట (గోల్డెన్ అవర్)లోపు సమీప ఆసుపత్రికి తీసుకెళ్లడం లేదా 112 నంబర్?కు ఫోన్ చేసి అంబులెన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సంవత్సరానికి సుమారు 50,000 మంది వరకు ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి పోలీసుల నుంచిగానీ, ఇతరుల నుంచిగానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని, గుడ్ సమారిటన్ చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి ఏఎంవీఐ, శివయ్య కానిస్టేబుల్, భీముడు తదితర సిబ్బంది, వాహనదారులు, డ్రైవర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- బిఆర్ఎస్ పార్టీలో చేరిన" బీమా" దంపతులు
- కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న బీమా
- కార్పొరేషన్ ఎన్నికల బరిలో దిగేందుకు రంగం సిద్ధం.



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, మాజీ కౌన్సిలర్లు బీమా శ్రీధర్ దంపతులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భీమ శ్రీధర్, ఆయన సతీమణి బీమా శ్రీవల్లి లు గులాబీ కండువా కప్పుకొని టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా దంపతులు ఇరువురు పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సూచన మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తొ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. భీమ దంపతులు ఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీకి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆ పార్టీ నాయకుల్లో చర్చలు ప్రారంభమయ్యాయి. దీంతో కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీకి బీమా శ్రీధర్ బిగ్ షాట్ ఇచ్చినట్లు అయింది. భార్యాభర్తలు ఇరువురు గతంలో మున్సిపల్ కౌన్సిలర్గా గెలిచిన విషయం పాఠకులకు విధితమే. బీమా శ్రీధర్ దంపతులు పార్టీలో చేరిన సమయంలో మాజీ మంత్రి దయాకర్ రావు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. నూతనంగా జరుతున్న రైల్వే సైడింగ్ పనులను సమీక్షించారు. అనంతరం ఆయన, సి.హెచ్.పి కొరకు స్థల పరిశీలన, పనులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తో కలిసి సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ మాట్లాడుతూ నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని సూచించారు. అలాగే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచేలా చూడాలని జిఎం తో పాటు సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు , జిఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపకొల్లు వెళ్లే రహదారి వెడల్పు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్య

**-వాహనదారులు ఇబ్బంది కలుగకుండా రోడ్డును నిర్మించాలని**
**-సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు మండల కేంద్రం నుంచి పాపకొల్లు కు వెళ్లే రహదారి వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వెడల్పుగా నిర్మించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రహదారి విస్తీర్ణ పనుల్లో భాగంగా గుత్తేదారు పాత రోడ్డును ఆనుకుని మూడు అడుగులు పెంచి రోడ్డును నిర్మిస్తున్నారని, దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి నిత్యం వందలాది మంది ప్రజలు ఆటో,టూ విల్లర్ వాహనాల ద్వారా వస్తుంటారని,దింతో ప్రధాన ప్రదేశాల వద్ద వాహనాల రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తొ ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా ఎస్బిఐ,ఏపీజీవీబీ బ్యాంక్ ల వద్ద,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుందని,సదరు కాంట్రాక్టర్ కేవలం మూడు అడుగుల రోడ్డు వెడల్పుగా వేయడం వల్ల అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. జూలూరుపాడు ప్రధాన రహదారి నుండి పాపకొల్లు కు వెళ్ళే ప్రదేశంలో ఉన్న దుకాణాల సముదాయం,బ్యాంక్ ల ముందు వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యతొ ఆటో కార్మికులు,ఉద్యోగులు,విద్యార్థులు అవస్థలు పడుతున్నారని నరేంద్ర కుమార్ తెలిపారు. అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణంలో కనీసం ఏడు అడుగుల రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రజల అవసరాన్ని, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులకు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు నిర్మాణ పనులు ప్రజలకు అనుకూలంగా నిర్మిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా,యల్లంకి మధు,యాస రోశయ్య,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా,కొండా వీరయ్య,గార్ల పాటి వీరభద్రం,ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ ,ఎస్కే బుడెన్ పాషా, మోదుగు దానియేలు,గార్లపాటి కిరణ్, పటేలు కృష్ణ,ఇల్లంగి సుందర్రావు, కోటి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ట్రస్ట్ చైర్మన్ కు సన్మానం

భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)–లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థల సీనియర్ సభ్యులు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ చైర్మన్ యేగి సూర్యనారాయణ కు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ తెక్సాస్, యు.ఎస్ వారు డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం మరియు గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఈరోజు జీయర్ మఠంలో ఘనంగా సన్మానించారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో భాగస్వామిగా ఉన్నారని, దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రజలకు యేగి సూర్యనారాయణ ఎన్నో విశేషసేవలు అందిస్తున్నారని, వారికి డాక్టరేట్ రావడం భద్రాచలం పట్టణానికే చాలా గర్వకారణం అని పలువురు వక్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పి. కమలా రాజశేఖర్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, శ్రీరామా క్లబ్ అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, విద్యావేత్త టి. సిద్దులు, జి. యస్. శంకర్ రావు, కురిచేటి శ్రీనివాస్, గాదె మాధవరెడ్డి. పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, జీయర్ మఠం అధ్యక్షులు జి. వెంకటాచారి, ఎం. సిద్దారెడ్డి, పార్క్ కృష్ణ, సి. హెచ్. రామలింగేశ్వర రావు, బి. వెంకటరెడ్డి,, పిన్నింటి బాలాజీ, వాసు, ఉమాశంకర్ నాయుడు, నాగ సూర్యనారాయణ, ఎ. నరసింహాచారి, వీధుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్ధులను గెలిపించండి

**- కాంగ్రెస్ మద్దతుతో 21, 31 డివిజన్లలో సిపిఎం పోటీ**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ఎన్నికల్లో సిపిఎం రెండు డివిజన్లలో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో అనేక మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ ప్రశ్నించే గొంతుకులను పాలకమండలిలో ఉంచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే సిపిఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా వాటి పరిష్కారానికి మరింత పోరాటం చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజా ప్రతినిధుల సభలలో ప్రజల వాణిని వినిపించడానికి అవకాశం వచ్చిన ఈ సందర్భంలో సిపిఎం అభ్యర్థులను గెలిపించి ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతుకులను ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజల సమస్యలు వాటికి అవసరమైన పరిష్కారం మార్గాల పట్ల సిపిఎంకు స్పష్టమైన అవగాహన ఉందని భవిష్యత్తులో ఆ అవగాహనతో ప్రజా సమస్యలను పాలకమండలిలో వినిపిస్తామని అందుకు ప్రజలు సిపిఎం కు అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కున్సోత్ ధర్మ జిలకర పద్మ వీర్ల రమేష్ భూక్యా రమేష్ పాల్వంచ టౌన్ కార్యదర్శి తులసీరామ్ నాయకులు కే సత్య జునుమాల నగేష్ గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీను గూని నాగచందర్ ఆలేటి శ్రీను నిరంజన్ మాధవి కుమారి నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**-ఏఐటీయూసీ ఎండి యూసఫ్.**
**- జాతీయ కార్మిక సంఘాల జిల్లా సదస్సు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో కార్మిక వర్గం బ్రిటిష్ పాలకులు పై పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం బడా పారిశ్రామిక వర్గాలకు లాభం చేకూర్చాలని 50 కోట్ల కార్మికుల హక్కులను మోడీ కాలరాస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ ఆరోపించారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాలు ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, సిఐటియు, ఇఫ్టు, టీయుసిఐ, బిఆర్టీయూ, సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సదస్సులో యూసుఫ్ మాట్లాడారు.కార్మికులు పోరాడి అమరత్వం పొంది సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారీ వర్గాలకు ప్రస్తుతం లేబర్ చట్టాలు అడ్డంగా ఉన్నందున వాటిని మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. నూతనంగా నాలుగు లేబర్ కోర్డ్ తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు.తక్షణమే లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సదస్సులోఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటీ ప్రసాద్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు జలీల్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య, జిల్లా ప్రధాన సురేందర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో కార్మికుల చట్టాల నిర్మూలన చేసి కార్మికులను నిరాయుధలని చేసేందుకు ప్రయత్నం చేయడం విచారకరమన్నారు.కార్మిక వర్గం శ్రమను పెట్టుబడి దారులకు దోచి పెట్టేందుకు మోడీ ప్రభుత్వం శాసనం చేస్తుందని వ్యాఖ్యానించారు. ప్రశ్నించారు.ఇప్పటికి మోడీ ప్రభుత్వం ఒకవైపు కార్మి చట్టాల మార్పు,ఉపాధి హామీ చట్టం మార్పు చేస్తూ రద్దు చేస్తూ, విద్యుత్ సవరణ బిల్లు,విత్తనసవరణ చట్టం,ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం,స్వదేశీ బ్యాంకులపై విదేశీ బ్యాంకులతో పెట్టుబడు లకు ఆహ్వానం ఇస్తుందని ఆరోపించారు. అంతేగాక రక్షణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులు,ఇలా చెప్పుకుంటూ పోతే భారత దేశంలో ప్రకృతి వనరులు మొత్తాన్ని కూడా సర్వనాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం దారులు తెరుస్తూ దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని వారు ఆరోపించారు.కార్మిక సోదరీ సోదరులారా రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు బందు పెన్షన్ బందు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బందు సంక్షేమ పథకాలు బందు విద్యా వైద్యం బందు చేస్తూ ప్రజలని నడిరోడ్డుపై నిలబెట్టేందుకు బిచ్చగాళ్లగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ దశలో కార్మికులందరూ దేశ సమగ్రతను సంక్షేమ చట్టాలను కాపాడుకునేందుకు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు నాగభూషణం,జి నగేష్ గోనె మని,వంగ వెంకట్, భాస్కర్, ఎండూరి ప్రభావతి,కే బ్రహ్మాచారి, భూక్యా రమేష్,జి పద్మ, నూపా భాస్కర్, సంజీవ్, డీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన

**-ట్రాఫిక్ నియమాలను తెలుపుతున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు పోలీసులు బుధవారం వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి వాహనదారులకు ట్రాఫిక్ నియమాలను వివరించారు.వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసే సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉండే విధంగా వాహనదారులు చూసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. తద్వారా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు వెళ్ళవచ్చుని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, రామకృష్ణ,వెంకట్,పాల్గొన్నారు

# ఫిబ్రవరి 12 న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**-నాలుగు లేబర్ కోడ్ లు రద్దు అయ్యేవరకు ఐక్యంగా పోరాడుదాం**
**-నాలుగు లేబర్ కోడ్ లు అమలును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసర్మించుకోవాలి**
**-సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్**

ములకలపల్లి,సూర్య(మేజర్న్యూస్)–కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకోచ్చి కార్మిక వర్గానికి రక్షణ గా ఉన్న 29 కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్పొరేట్ సంస్థలకు అనుకులమైన నాలుగు లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే ఉపస్వరించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రము లో పలు కార్మిక వాడల్లో యాజమాన్యాలకు, ప్రభుత్వ ఉద్యోగులకు సమ్మె నోటిసులు అందజేశారు.ఎంపిడిఓ కార్యాలయంలో సూపర్డెంట్ వి.విజయరాజుకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమ కు శాపంగా మారిందని కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను రక్షించాల్సిది పోయి కార్మిక హక్కులను పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తుందని చెప్పారు. 8 గంటల పని విధానాన్ని బదులు 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చూస్తే బిజెపి ప్రభుత్వం గద్దె దించే వరకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం అవుతుందని హెచ్చరించారు. కార్మిక హక్కులను కాలరాయలని చూస్తే కేంద్ర ప్రభుత్వ విధానాల పై ఉద్యమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు,కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు ఉరి తాడులా మారిన నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపస్వరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్కుల శ్రీను, మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, వర్క రుక్మధరావు, వగ్గేల దారయ్య, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు నున్నా లక్ష్మీ, పుష్ప, నాగలక్ష్మి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్- ప్రసాద్ రావు

**సీసీ కెమెరాలు పెట్టి ప్రజలలో అవగాహన కల్పించాలి**






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సీసీటీన్స్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

# చిరుమర్రి వద్ద ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడి

**చిరుమర్రి వద్ద ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడి
ముదిగొండ పోలీసుల చర్యలు
మూడు ట్రాక్టర్లు స్వాధీనం**




**ముదిగొండ,సూర్య మేజర్ న్యూస్:-**
అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే దిశగా ముదిగొండ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో, పెట్రోలింగ్‌లో భాగంగా చిరుమర్రి సమీపంలో తనిఖీలు నిర్వహించిన పోలీసు సిబ్బంది, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకున్నారు.
ఈ ఘటనలో పెదమండవ గ్రామానికి చెందిన షేక్ జానీపాష, తిరుపతిరావు, అలాగే ముదిగొండకు చెందిన అప్పారావు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి, వారికిచెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ముదిగొండ సీఐ మురళి ఆదేశాల మేరకు, ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ముదిగొండ పోలీసులు స్పష్టం చేశారు.

# ఏరియా జిఎంను సన్మానించిన ఏఐటియుసి నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో జిఎంగా విధులు నిర్వహిస్తున్న ఎం.షాలేం రాజు ఉత్తమ అధికారిగా సంస్థ ఎంపిక చేయడం పట్ల ప్రధాన గుర్తింపు సంఘమైన ఏఐటియుసి నాయకులు బుధవారం ఆయనను పట్టు శాలతో ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవం నాడు కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికై సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సింగరేణి సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియంలో సన్మానం చేయడం జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని జిఎం చాంబర్‌లో జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజును శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు, నాణ్యమైన బొగ్గు రవాణా, కార్మికుల భద్రతా చర్యల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. కార్మిక కాలనీల్లో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో, ఆవిధంగా ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లోనూ పలు సంక్షేమ కార్యక్రమాలు అందించారని, జీఎం షాలేం రాజును కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య,వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హుమాయూన్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ,భుక్య రమేష్,నాయకులు మండల రాజేశ్వరరావు,మల్లికార్జున్, సురేందర్ రెడ్డి, తతిదారులు పాల్గొన్నారు.

## హమాలీలకు దుప్పట్లు పంపిణీ చేసిన డాక్టర్ విజయలక్ష్మి



**- కన్న తండ్రి జయంతిని ఘనంగా నిర్వహించిన డాక్టర్**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కన్న తండ్రి జయంతిని పురస్కరించుకుని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి కొత్తగూడెం పట్టణంలోని హమాలీలకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాత తరం వైద్యులు స్వర్గీయ డాక్టర్ వేములపల్లి రాజారావు 85వ జయంతి వేడుకలను ఆయన కుమార్తె డాక్టర్ విజయలక్ష్మి, భర్త పసుమర్తి అనంతం లు వ్యాపార కేంద్రంగా ఉన్న పెద్ద బజారుకు చెందిన హమాలీలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పల్లపోతు శ్రీనివాస్ (వాసు), సామాజిక కార్యకర్త, శ్రీనగర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లగడపాటి రమేష్, శ్రీలక్ష్మి జ్యువలరీ యజమాని శశి, అయిత ప్రకాష్, బొడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారి అంకిత గౌడ్ ను సన్మానించిన బీసీ సంఘం అధ్యక్షులు భరద్వాజ రాంబాబు..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) - కొనకళ్ళశ్రీనివాస గౌడ్ కుమార్తె కుమారి అంకిత గౌడ్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ పరీక్షలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించటంతో మందలపల్లి బీసీ సంఘం అధ్యక్షులు భరద్వాజ రాంబాబు ఆధ్వర్యంలో కుమారి అంకితను శాలువాతో ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయిలో బార్ కౌన్సిల్ పరీక్షలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు సాధించిన కుమారి అంకితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు భరద్వాజ రాంబాబు తో పాటు మండల గౌడ్ సంఘం సెక్రెటరీ కందుల సుబ్బారావు, మందలపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చింతలపాటి మురళి, మందలపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మడిపల్లి వెంకటేశ్వరరావు, కాస గాని రవి, పరస అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరీక్షా కమిటీ సభ్యురాలిగా ప్రిన్సిపాల్ విజయకుమారి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 28ఊకారేపల్లి కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులుగా నియమితులైనారు. ఎన్. విజయకుమారిని జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు విడుదల చేసింది.ఖమ్మం జిల్లాలో డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా ఒక మహిళ నియమితులు కావటం ఇదే ప్రధమం .డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ గా కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి నియమితులు కావటం పట్ల కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌తో పాటు జిల్లాలోని వివిధ అధ్యాపక సంఘాలు, ప్రిన్సిపల్ సంఘం నాయకులు,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ షురూ

**– బి ఆర్ ఎస్ నుంచి కుసంపూడి దంపతులు.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి బుధవారం నాడు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొదటిరోజు బీ ఆర్ ఎస్ ,బిజెపి పార్టీల నుండి నామినేషన్స్ దాఖలు చేశారు. మున్సిపాలిటీలోని 3 వార్డు ,14 వార్డ్ లకు బి ఆర్ ఎస్ నుండి కూసంపూడి మహేష్ , ఆయన సతీమణి కుసంపూడి మాధురి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. భారతీయ జనతా పార్టీ నుండి సుదర్శన్ మిశ్రా 21 వార్డుకు నామినేషన్ వేశారు.2020 లో సత్తుపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కూసంపూడి మహేష్ చైర్మన్ గా గెలుపొందారు.తాజాగా ఆయన ఆయన సతీమణితో కలిసి రెండు వార్డులకు నామినేషన్లను దాఖలు చేశారు.

# కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన కొత్తగూడెం మాజీ కౌన్సిలర్ భీమా శ్రీధర్ మరియు శ్రీవల్లి..హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భీమా శ్రీధర్ మరియు శ్రీవల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.కేటీఆర్ వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బిగ్ షాక్ తగిలింది.కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్,జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్:-
# 58వ డివిజన్

**జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ను పరామర్శించిన: సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఈరోజు ఉదయం 58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారు ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్రాక్చర్ అయిందని తెలుసుకొని వారి స్వగృహంలో పరామర్శించిన ×ఖీఖ జిల్లా అధ్యక్షులు షేక్ సుభాని గారు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు గారు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు షేక్ పాషా గారు మరియు 58వ డివిజన్ ముఖ్యులు మున్నేన జగన్, ముత్యం సూర్య తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంచర్ల రాధాకృష్ణ ఆశయ సాధనకై పోరాడుదాం.....

**-నున్నా నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి....**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం నగరంలో వ్యాపార వర్గాల సమస్యలపై. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి చిల్లంచర్ల రాధాకృష్ణ సిపిఎం పార్టీ వ్యాపార వర్గాల శాఖ సభ్యులుగా ఉంటూ నిరంతరం కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలపై పోరాడిన వ్యక్తిని ఆయన మరణం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు ఖమ్మం కిరాణం అండ్ జాగిరి మర్చంట్ హాల్లో ప్రముఖ వ్యాపారస్తులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూశ్రీ చిల్లంచర్ల రాధాకృష్ణ వారి కుటుంబం వారి నాన్న చిల్లంచర్ల రాములు వారి అన్నదమ్ములు మొత్తం కుటుంబం కమ్యూనిస్టు పార్టీతో ఉద్యమాలతో ముడి పడిందని చిల్లం చర్ల రాములు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు తర్వాత కాలంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడాలని ఆ సందర్భంగా రాములు ని ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అరెస్టు చేపించారని జైలు జీవితం అనుభవించారని రాములు తుది శ్వాస వరకు ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం కోసం వారి ప్రాంతంలో సిపిఎం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోసం కృషి చేశారని ఆ తర్వాత కాలంలో చిల్లం చర్ల రాధా సిపిఎం పార్టీ సభ్యులుగా ఉంటూ బురద రాగాపురం మోతీ నగర్ పిఎస్ఆర్ రోడ్ ప్రాంతాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారని సిపిఎం పార్టీ



కౌన్సిలర్లు కార్పొరేటర్ల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి తిరిగేవారని మంచి నాయకుడిగా మంచి వ్యక్తిగా ఆ ప్రాంతంలో గుర్తింపు ఉన్న వ్యక్తిని అన్నారు అనారోగ్యంతో గుండెపోటుతో శబరిమలై లో మృతి చెందటం దురదృష్టకరమని ఆయన మరణం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం సుబ్బారావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రం,యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ ,త్రీ టౌన్ కార్యదర్శి బు క్యా శ్రీను పార్టీ ఖమ్మం డివిజన్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు 31. 35 కార్పొరేటర్లు ఎర్ర గోపి య ల్లంపల్లి వెంకట్రావు బండారు యాకయ్య ఎస్.కె ఇమామ్ . బండారు వీరబాబు ఎర్ర రంజిత్ ఎస్ కే సైదులు ఎస్కే బాబు.బజ్జురి ఇందిరా రమణారెడ్డి పి జార్జ్ పగడాల మోహన్ రావు బల్లమూడి వెంకటేశ్వరరావు వ్యాపార ప్రముఖులు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి సోమ నరేష్ వేములపల్లి వెంకన్న చిన్ని కృష్ణారావు అచ్యుతమూర్తి రాయపూడి వెంకటరమణ అరవపల్లి అశోక్ చిల్లం చర్ల అశోక్ నున్న సత్యనారాయణ జిబి చౌదరి మరియు వారి కుటుంబ సభ్యులు కుమారులు కూతుళ్లు పాల్గొన్నారు..

# కప్పు కొట్టే వరకు విశ్రమించకండి..

**-మీ కలలను సాకారం చేసుకోండి.**
**-ఎంచుకున్న లక్ష్యాలు దరిచేరే వరకు వెనకాడవద్దు.**
**-ప్రతి క్రీడాకారిణికి విద్య, క్రీడా రెండు ప్రధానమే.**
**-ఆల్ ది బెస్ట్ ఫర్ ఆల్..:: డాక్టర్ తుమ్మల యుగంధర్.**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఇందిరాగాంధీ ఐదవ జాతీయ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ ఆఫ్ 2026 లో మీ క్రీడా ప్రతిభను ప్రదర్శించి కప్పు కొట్టే వరకు విశ్రమించవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మాట్లాడారు.మీ కలలను సాకారం చేసుకోవాలని, మీరు ఎంచుకున్న లక్ష్యాలు దరిచేరే వరకు వెనకాడవద్దని, ప్రతి క్రీడాకారిణికి విద్య, క్రీడా రెండు ప్రధానమేనని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ పేరిట మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఏడబ్ల్యూటిసిఏ డైరెక్టర్ సందీప్ ఆర్యలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. క్రీడాకారుల అభ్యున్నతి కోసం తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారిణి తమ తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్ మహమ్మద్ అశ్రీఫ్, నాయకులు ఫరీఫ్ ఖాద్రి, రాజస్థాన్ మార్బుల్స్ అధినేత భావర్జి, ఉమేష్ జి, సైద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా పోటీల వివరాలు**

తమిళనాడు వర్సెస్ తెలంగాణ జట్లు తలపడగా తెలంగాణ జట్టు 140 పరుగుల ఆదిక్యంతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్






ప్రారంభించిన తెలంగాణ జట్టు 20 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేశారు. బెస్ట్ బ్యాట్స్మెన్ అన్ను సహని 66 బంతుల్లో 87 పరుగులు, వైష్ణవి 46 పరుగులు, నేహా గుండెల 42 పరుగులు చేశారు. తమిళనాడు జట్టు బౌలర్ జైశ్రీ రెండు వికెట్లు తీసుకున్నారు. విజయానికి 210 పరుగుల లక్ష్యంతో దిగిన తమిళనాడు జట్టు20 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి 64 పరుగులు చేసి ఓటమిపాలైనారు.విదర్భ వర్సెస్ మహారాష్ట్రమొదట బ్యాటింగ్ ఎంచుకున్న మహారాష్ట్ర జట్టు 121 పరుగులు చేయగా, విదర్భ జట్టు 124 పరుగులు చేసి విజయం సాధించింది.

**ఢిల్లీ వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్**

మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్రప్రదేశ్ జట్టు 144 పరుగులు చేయగా, ఢిల్లీ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసి విజయం సాధించింది.నెల 29వ తేదీన ఢిల్లీ వర్సెస్ మహారాష్ట్ర జట్లుతలపడనున్నాయి.రెండవ, మ్యాచ్ ఉత్తరాఖండ్ వర్సెస్ తమిళనాడు జట్లు, మూడవ మ్యాచ్ తెలంగాణ వర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్లు తలపడనున్నాయనీ టోర్నమెంట్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, డైరెక్టర్ సందీప్ ఆర్య లు తెలిపారు.

# కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఆహ్వానం

**- జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక జేవియర్ ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2025-26 సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న డైరీ సైన్స్ (01)పోస్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకుల నియామకాలు 30-01-2026 శుక్రవారం నాడు డెమో ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని నెట్ సెట్ పీహెచ్ డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.కళాశాల కమిషనర్ నిబంధనల మేరకు నియామక ప్రక్రియ ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులు 29 -01 -2026 సాయంత్రం నాలుగు గంటల లోపు పూర్తి బయోడేటా తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జతచేసి అప్లికేషన్ ను జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి నందు సమర్పించగలరు.

# వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వైరా ఏసీపీగా ఎస్. సారం గపాణి బుధవారం బాధ్య తలు స్వీకరించారు. అనం తరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈరోజు రిపోర్ట్ చేశారు.


# కార్పెంటర్లలో వృత్తి నైపుణ్యతను పెంచడమే యాక్షన్ టెస్సా లక్ష్యం

**- 500 ల మంది కార్పెంటర్లకు ఘనంగా సన్మానం**

**- యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఎన్నో ఏళ్ల నుంచి కార్పెంటర్లు తమ వృత్తి పరంగా చేతి వృత్తులపైనే ఆధారపడి జీవనాధారం సాగిస్తున్నారు . అలాంటి కార్పెంటర్లలో అధునాతన పరికరాలు పరిజ్ఞానంతో ముందుకు సాగుతూ వారిలో వృత్తి నైపుణ్యతను పెంచే లక్ష్యంతో యాక్షన్ టెస్సా పని చేస్తోందని యాక్షన్ టెస్సా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి అన్నారు . ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లకు వృత్తి నైపుణ్యత సదస్సుపై అవగాహన కార్యక్రమంను యాక్షన్ టెస్సా సౌజన్యంతో బుధవారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు . ఈ అవగాహన కార్యక్రమంకు కార్పెంటర్లు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్దన్ రెడ్డి ,టెస్సా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అగర్వాల్ , యాక్షన్ టెస్సా ఉత్పత్తుల అథారైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ , శ్రీ శ్రీనివాస ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వచ్చారు . సదస్సును ఉద్దేశించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు



వడ్రంగులు వెన్నెముక లాంటివారని అన్నారు . కార్పెంటర్లలో ఉన్న నైపుణ్యాన్ని , సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచన చేశారు . సదస్సు అనంతరం టెస్సా యాక్షన్ ఆధ్వర్యంలో 500 లమంది కార్పెంటర్లను శాలువతో సత్కరించి మెమోంటోలను అందజేశారు . ఈ కార్యక్రమంలో కార్పెంటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బాలుడు మృతికి కారణమైన ఇద్దరికీ ఏడేళ్లు జైలు శిక్ష విదిస్తూ..మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు, గౌరవ న్యాయమూర్తి: కె. ఉమాదేవి గారు తీర్పు చెప్పారు. వివరాలలోకి వెళ్తే 2022 ఆగస్టు 21న కల్లూరు మండలం శాంతినగర్ కాలనీలో కంచపోగు పెద్ద సత్యం ఇంట్లో జరుగుతున్న పెండ్లి శుభకార్యానికి ఫ్లడ్లైట్స్ కోసం విద్యుత్ స్తంభం నుండి లాగిన సర్వీస్ వైరును నిర్వక్ష్యంగా కిందకు వదిలేసి నా కొడుకు కొత్తపల్లి రాణా హుస్సేన్ (8సం) చావుకు కారకులైన కంచపోగు పెద్ద సత్యం, కంచపోగు నరేష్, కంచపోగు లక్ష్మయ్య (ఎలక్ట్రిషియన్) లపై తగు చర్యలు తీసుకోవాలని తల్లి కొత్తపల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అనంతరం న్యాయస్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. ఞా2 కంచపోగు నరేష్ మృతి చెందటంతో ఞా1కంచపోగు పెద్ద సత్యం, ఞా3 కంచపోగు లక్ష్మయ్య కు జైలు శిక్ష విధించారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ సి.హెచ్. హనోక్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్.పి. జ్యోతిబసు ఎస్సై కె. శ్రీకాంత్, హోంగార్డ్మహమ్మద్ అయూబ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త- లాలాలజపతిరాయ్ జన్మదిన వేడుక



**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం పట్టణంలోని త్రివేణి విద్యాసంస్థ లో ప్రముఖ రచయిత, సంఘసంస్కర్త మరియు స్వాతంత్ర సమరయోధుడుఅయిన లాలాజప తిరాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ లాలా లజపతిరాయ్ చిత్రమాలికకి పూలమాల అలంకరించి,వారు చేసినటువంటి సేవలను వారి యొక్క కృషిని కొనియాడారు, వారు పంజాబ్ కేసరిగా ఎలా పేరు పొందారు, ఆర్య సమాజం ఎలా స్థాపించారో వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**వైరారూరల్ (సూర్య న్యూస్):-**

వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు చేర వేసే పత్రిక నేటిపత్రిక దినపత్రిక సూర్య అని వైరా ఎస్సైలు పుష్పాల రామారావు,వెంపటి పవన్ కుమార్ లు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో నిరంతరం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుండే పత్రిక అని కొనియాడారు.సూర్య పత్రిక ప్రతినిధులు సయ్యద్ అతావుల్లా,మోదుగు వినోద్ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్కిరాల శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు,రిజ్వాన్, తాటిపూడి ఉపసర్పంచ్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# మారాథోన్ రన్నర్ పిల్లి రాజు ను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఇటీవల ముంబై, కోల్కతా, ఢిల్లీ నగరాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి మారాథోన్లలో పాల్గొనితన ప్రతిభతో మెడల్స్ సాధించిన ఏఆర్ కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ఇటీవల నిర్వహించిన ముంబై మారాథోన్లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పాల్గొన్నారని, ఇది ఆసియాలోనే అతిపెద్ద మారాథోన్గా గుర్తింపు పొందిందని పిల్లి రాజు తెలిపారు. పోలీస్ అధికారుల ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక మారాథోన్లలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు.